

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

# బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు

పాలకుర్తి రూరల్, అక్టోబర్ 1 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని తీగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి మంత్రి ఎర్రబెల్లి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్, నియోజక వర్గంలో తాను చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో భారీగా చేరుతున్నారన్నారు. తనను నమ్ముకుని పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తనూ కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీల అడ్రస్ గల్లంతయ్యిందన్నారు. నియోజక వర్గంలో కాంగ్రెస్‌కు డిపాజిట్ దక్కదన్నారు. మాయ మాటల కాంగ్రెస్‌ను, మోసాల బీజేపీని ప్రజలు తరిమికొట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గంలో తిరుగుతున్న కొత్త బిచ్చగాళ్లను ప్రజలు పట్టించుకోరని చెప్పారు. అభివృద్ధి సంక్షేమానికి ప్రజలు పట్టం కడతారని పేర్కొన్నారు. యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బాలగాని రాజు, చిదిరాల సోమయ్య, దండెంపల్లి రాకేశ్‌ల ఆధ్వర్యంలో 10 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ పోగు రాజేశ్వరీ శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల కొంరయ్య, ఉప సర్పంచ్ మొగుళ్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

- మూడోసారి సీఎం కేసీఆరే..
- వచ్చే ఎన్నికల్లో ప్రజలు అఖండ విజయం చేకూర్చాలి
- ఉనికి కోసమే విపక్షాల ఆరోపణలు
- జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడుతున్న ముత్తిరెడ్డి

బచ్చన్నపేట, అక్టోబర్ 01 : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంజయ్య నగర్‌లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. రోడ్డు వెంట పెరిగిన పిచ్చి మొక్కలను ఆయన గ్రామస్తులతో కలిసి తొలగించారు. అనంతరం అంజయ్య నగర్‌లోని గణపతిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని అన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని చెప్పారు. కేసీఆర్ సైనికులే జనగామలో ఉన్నారని, ఆయన వర్గ మొకటే అన్నారు. రూ. 400 కోట్లతో తపాస్‌పల్లి ద్వారా చేర్యాల, బచ్చన్నపేట, జనగామ ప్రాంతాలకు మంచినీరు అందించడం జరుగుతుందన్నారు. మల్లన్నసాగర్ నుంచి తపాస్‌పల్లికి లింక్ అయితే ఈ ప్రాంతానికి సాగు, తాగునీటికి ఇబ్బందులుండవన్నారు. ఇప్పుడు రెండుసార్లు చెరువులు నింపుకుంటున్నామని, తెలంగాణను చూసి ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. బచ్చన్నపేటలో ఎన్నో గ్రామాల్లో తాగునీటికి కటకట ఉండేదన్నారు. నాడు 100 ట్యాంకులు ఉంటే నేడు 350 కట్టించామన్నారు. పోయినసారి కంటే ఈ సారి మరింత మెజార్టీతో కేసీఆర్ గెలుపు ఖాయమని ఎన్నో సర్వేలు చెప్తున్నాయన్నారు. ఇక్కడ పది గుంటల భూమి కరెంటుతో సాగుచేసుకుంటే రూ. 40 లక్షలు పలుకుతున్నదని, ఇది వాస్తవం కాకపోతే తాను రాజకీయం చేయనన్నారు. మిషన్ కాకతీయలో చెరువులు లోతు అయ్యాయా? లేదా? బావిలో నీటి ఊటలు పెరిగాయా? లేదా? అని కాంగ్రెస్ నేతలను ప్రశ్నించారు. కాళేశ్వరం ఒక బృహత్తర ప్రాజెక్ట్ అని, భూ మండలంలో కేసీఆర్ తప్ప ఎవరూ చేయలేరని అన్నారు. తెలంగాణ పథకాలను దేశం అచరిస్తున్నదన్నారు. కాంగ్రెస్, బీజేపీలు సర్వే చేసినా తెలంగాణలో కేసీఆర్ గెలుస్తున్నారని వచ్చాయన్నారు. మూడు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న తెలంగాణలో భూములకు విలువలు పెరిగాయని ముత్తిరెడ్డి అన్నరు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీశ్ రెడ్డి, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, నాయకులు మల్లారెడ్డి, హరికృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కవిత, అరుణ, సుశీల, ఆజాం, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అంజయ్య, రాజనర్సు, అయిలయ్య, ఫిరోజ్, సిద్దారెడ్డి, మహేందర్‌రెడ్డి, కిష్టయ్య, భాస్కర్, రవీందర్‌రెడ్డి, దస్తగిరి, వేణు, కనకయ్య, రాజు, కైసర్, ఆజీం, సిద్దిరాంరెడ్డి, రాజు, ఎల్లయ్య, కక్కెర్ల రాజు, ఏపీఎం నాగేశ్వర్‌రావు, సూపరెండెంట్ శ్రీనాథ్‌రెడ్డి, సీసీ సత్యానారాయణ, నర్సింహులు, తిరుమల, విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, వీవోఏలు, అశ వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ రోడ్డు ఏర్పాటు చేయాలి

నర్మెట, అక్టోబర్ 1 : జనగామ-నర్మెట రహదారి గత వర్షాలకు గానుగుపహాడ్ వద్ద కుంగిపోవడంతో నర్మెట, హుస్నాబాద్ వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో వెంటనే ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలని ఆర్అండ్‌బీ అధికారులను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఫోన్‌లో ఆదేశించారు. ఆదివారం మండల కేంద్రం నుంచి జనగామకు వెళ్తున్న ఎమ్మెల్యే దృష్టికి రోడ్డు విషయాన్ని స్థానికులు తీసుకురాగా, వెంటనే స్పందించిన ఆయన పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు నీరేటి సుధాకర్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు గోపగోని యాదగిరి, గోపగోని శ్రీధర్, గోపగోని రవి, స్వామి, శోభన్, బెడుదం సుధాకర్, చంద్ర కాంత్, గోపగోని శ్రీనివాస్ తదితరులున్నారు.



మంత్రి ఎర్రబెల్లికి వినతిపత్రం ఇస్తున్న సింగరాజుపల్లి నాయకులు

## సింగరాజుపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలి

దేవరుప్పుల, అక్టోబర్ 1 : సింగరాజుపల్లి కేంద్రంగా కొత్త మండలాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామానికి చెందిన నాయకులు ఆదివారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును హన్మకొండలోని అతిథి గృహంలో కలిసి వినతిపత్రం అందజేశారు. పీఏసీఎస్ చైర్మన్ లింగాల రమేశ్‌రెడ్డి నేతృత్వంలో బీఆర్ఎస్ యువజన నాయకులు కొమ్ము సాయి, దయన్న యూత్ అధ్యక్షుడు అటికెం శేఖర్ గౌడ్, రాపాక రమేశ్, మేకపోతుల సోమరాజ్, జోగు నాగరాజు మంత్రిని కలిసి మండలాన్ని ప్రకటించాలని కోరారు. ఇందుకు సంబంధించిన మ్యాప్‌ను మంత్రికి అందజేశారు. స్పందించిన మంత్రి సంబంధిత శాఖకు ప్రతిపాదనలు పంపుతానని హామీ ఇచ్చారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దేవరుప్పుల, అక్టోబర్ 1 : దేవరుప్పుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1985-86 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం స్థానిక రెడ్డి సంక్షేమ సంఘం భవనంలో జరిగింది. ఈ సందర్భంగా తమ బాల్య స్మృతులను నెమరువేసుకున్నారు. తమకు చదువు చెప్పిన గురువులు ఆకవరం నర్సింహారెడ్డి, ఈదునూరి వీరారెడ్డి, బిళ్ల యాదవరెడ్డి, యామ రాంచంద్రయ్య, మర్రి గోపాల్‌రెడ్డి, ఓడపల్లి కొంరయ్య, శ్యామల మల్లారెడ్డి, కొమురయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాన్ని మారేపల్లి నరేంద్రాచారి, వేణుగోపాల్‌రెడ్డి, కుమారస్వామి, నల్ల యాదగిరి, జక్కి నర్సయ్య, జక్కి అరుణ, బబ్బూరి బాలరాజు, విద్యారాణి, మహేశ్వరం శ్రీనివాసరెడ్డి, కొండ్రెడ్డి కృష్ణారెడ్డి, కారుపోతుల కృష్ణస్వామి, దౌపాటి అయిలయ్య, ఎరుకల చంద్రయ్య, రామతార, మేఘమాల, బిళ్ల యాకూబ్‌రెడ్డి ఆర్గనైజ్ చేశారు.



తమ గురువులతో పూర్వ విద్యార్థులు



ఆర్మీ జవాన్‌కు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

# ఆర్మీ జవాన్‌కు ఘన స్వాగతం

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 1 : మండలంలోని ఛాగల్లుకు చెందిన ఆర్మీ జవాన్‌కు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పోగుల సారంగపాణి, స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో పూలదండలు వేసి డప్పు చప్పుళ్ల నడుమ గ్రామస్తులు ఆదివారం ఘన స్వాగతం పలికారు. గ్రామానికి చెందిన ఏదునూరి సాంబరాజు ఆర్మీ జవాన్‌గా జమ్ముకాశ్మీర్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల్లో 18 ఏళ్లు పనిచేసి పదవీ విరమణ పొంది తన స్వగ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సాంబరాజు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి దేశభక్తి కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొన్నం రజితా రాజేశ్, స్వాగత్ యూత్ అధ్యక్షుడు కూన రాజు, కడియం యువసేన అధ్యక్షుడు అన్నెపు కుమార్, గ్రామ యూత్ అధ్యక్షుడు పొన్న రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు శక్తి మేర సేవ చేద్దాం



మాట్లాడుతున్న కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు

పాలకుర్తి అక్టోబర్ 1 : సమాజంలో మానవ హక్కుల ఉల్లంఘన ఎక్కడ జరిగితే అక్కడ జాతీయ మానవ హక్కుల మండలి (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) ముందుండి సేవలందిస్తుందని కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌన్సిల్ ఆధ్వర్యంలో మహబూబాద్ జిల్లాలో సేవలందించడానికి పాలకుర్తిలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు సంస్థ తరపున శక్తి మేరకు న్యాయం చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. మహబూబాద్ జిల్లా ఇన్‌చార్జి టీ మల్లేశం అందుబాటులో ఉంటారని శ్రీనివాస్ రావు తెలిపారు. సమావేశంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రమేశ్, టీ రాజు, సందీప్, రాజు, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★ICICI, HDFC, AXIS, INDUSLND బ్యాంక్స్ క్రెడిట్ కార్డ్స్ సేలింగ్ కోసం ఎక్స్‌పీరియన్స్ & ఫ్రెషర్స్ లేడి టెలికాలర్స్ కావలెను. సాలరీ+ఇన్సెంటివ్స్, జాబ్ లోకేషన్-హన్మకొండ. సెల్: 8886188690.
NTW-5678

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380

RENT



★వరంగల్ బీటుబజార్ అయ్యగారి దొడ్డి ఎదురు గల్లీలో గ్రౌండ్ ఫ్లోర్‌లో 2,000 Sft. గలది. కిరాయికి ఇవ్వబడును. ఆఫీసులకు, షాపులకు, గోదాములకు అనువైనది. సంప్ర: 9700386212.
NTW-321567

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565